సంపుటి :02 సంచిక :149 పేజీలు :04

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

శుక్రవారం 01, ఆగస్టు 2025



## పీఆర్‌ఓకు బంగారు పతకం

వరంగల్ మామునూరు పీటీసీలో గురువారం ప్రారంభమైన తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పీఆర్ఓ మన్నవ మోహన కృష్ణ ప్రొఫెషనల్ ఫోటో గ్రఫీ విభాగంలో బంగారు పతకాన్ని సాధించి భద్రాద్రి పోలీస్ జోన్ కు తొలి బంగారు పతకాన్ని అందించాడు.

– అక్షరదర్బార్, మామునూరు




# గులాబీ దండు శంఖారావం

### 8న కరీంనగర్ వేదికగా భారీ బహిరంగ సభ



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ తో బీఆర్ఎస్ ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నది. బీసీ నాయకులు, ప్రజలను భాగస్వాములను చేస్తూ ఆందోళనలను ఉధృతం చేయాలని నిర్ణయించింది. పాతికేళ్ల క్రితం సింహగర్జన సభ పేరిట పార్టీ నిర్వహించిన మొదటి సభలాగనే కరీంనగర్ లో ఈనెల 8న బీసీ శంఖారావం దశల వారీగా పది జిల్లాలవారీగా భారీ బహిరంగ సభలు నిర్వహించి, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని బీఆర్ఎస్ లక్ష్యంగా పెట్టుకుంది. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఆమోదం లభించకపోతే, బీఆర్ఎస్ నేతలు కూడా ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలిసి బిల్లుల ఆమోదం అంశంపై వినతిపత్రం సమర్పించనున్నారు. తద్వారా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నది. అలాగే గోదావరిపై ఏపీలో అక్కడి ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు, తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమూ పార్టీ కార్యాచరణ రూపొందిస్తున్నది. –అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

- పాతికేళ్ల క్రితం కేసీఆర్ 'సింహగర్జన' చేసిన చోటే ఎంపిక
- 42శాతం బీసీ రిజర్వేషన్ల సాధనే ధ్యేయం
- భారీగా జన సమీకరణ చేసే పనిలో బీఆర్ఎస్ శ్రేణులు
- బనకచర్ల, ఎరువుల కొరతపైనా పార్టీ పోరాటం
- ఇప్పటికే శ్రేణులకు దిశానిర్దేశం చేసిన కేసీఆర్

02



# రూ.250 కోట్లు

### భూపాలపల్లి బైపాస్ రోడ్డుకు వార్షిక ప్రణాళికలో నిధులు

* వరంగల్ ఎంపీకి లేఖ ద్వారా తెలిపిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ
* డీపీఆర్ తయారు చేసి పనులు చేపడతామని వెల్లడి

02



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం పలు మార్లు కేంద్ర రోడ్లు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీని కలసి కోరారు. భూపాలపల్లి పట్టణంలో ప్రధానంగా భారీ ట్రాఫిక్, బొగ్గు రవాణా, పవర్ ప్లాంట్ యాక్టివిటీల వల్ల ఎన్ హెచ్-353సీపై తీవ్ర వాహన రద్దీ పెరగడంతో పట్టణమధ్యలో ప్రమాదాలు పెరిగిపోతున్నాయని ఎంపీ కేంద్రమంత్రికి వివరించారు.

-అక్షరదర్బార్, భూపాలపల్లి



# ఉప రాష్ట్రపతి ఎన్నికకు ముహూర్తం ఖరారు

- షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల కమిషన్
- 7న నోటిఫికేషన్.. 21వ తేదీ నామినేషన్ల దాఖలు చివరి తేదీ
- సెప్టెంబర్ 9న పోలింగ్.. ఇదే రోజు ఫలితాలు

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేయడంతో దేశ రాజకీయాల్లో పెద్ద కుదుపు వచ్చింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన రోజే, ఆరోగ్య కారణాలను చూపుతూ ధన్‌ఖడ్ తన పదవి నుంచి వైదొలిగారు. 2022 ఆగస్టు 11న బాధ్యతలు చేపట్టిన ఆయనకు వచ్చే ఏడాది ఆగస్టు వరకు పదవీకాలం ఉంది. కేవలం రెండేళ్ల 344 రోజులకే వైదొలగడం చర్చనీయాంశంగా మారింది. – అక్షరదర్బార్, ఢిల్లీ

02

## జేఎన్ఎస్ లో స్పోర్ట్స్ స్కూల్

- స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- క్షేత్రస్థాయిలో వసతులను పరిశీలించిన ఎమ్మెల్యేలు



02

# జేఎన్ఎస్ లో స్పోర్ట్స్ స్కూల్

* స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
* క్షేత్రస్థాయిలో వసతులను పరిశీలించిన ఎమ్మెల్యేలు



అక్షరదర్బార్, హనుమకొండ : హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సదుపాయాలు, వసతులను కల్పించి తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీని ఇక్కడే తాత్కాలికంగా ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకున్నామని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శుక్రవారం హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తాత్కాలిక ప్రారంభానికి అవసరమైన సదుపాయాలను ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియం ఆవరణలో ఉన్న హాస్టల్ భవనాలు, ఇండోర్, అవుట్ డోర్ క్రీడా మైదానాలను పరిశీలించి చేపట్టాల్సిన మరమ్మత్తులు, కల్పించాల్సిన సదుపాయాల గురించి అధికారులకు సూచించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థులకు క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహృదయంతో, వరంగల్ జిల్లా ప్రజలపై ఉన్న ప్రేమతో క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ మంజూరు చేయాలని అడిగిన వెంటనే ఒప్పుకున్నారని తెలిపారు. ఈ ఆగస్టు నుండే స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తాత్కాలిక ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించినట్లు తెలిపారు. బీసీసీఐని సంప్రదించి క్రికెట్ స్టేడియం నిర్మాణానికి నిధులు, అలాగే స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. జేఎన్ఎస్ ఆవరణలో విద్యార్థులకు హాస్టల్ వసతిలో ఉండాల్సిన సదుపాయల కల్పనకు, ఇండోర్, అవుట్ డోర్ క్రీడా సదుపాయాలు, పరికరాల ఏర్పాటుకు, అవసరమైన మరమ్మత్తులకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్పోర్ట్స్ అథారిటీ అధికారులను ఆదేశించారు. ఆగస్టు నెలలోనే స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ప్రారంభించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, జిల్లా యువజన క్రీడాధికారి గుగులోతు అశోక్ కుమార్, స్పోర్ట్స్ అథారిటీ, కుడా, మున్సిపల్ అధికారులు, నాయకులు, కోచ్ లు పాల్గొన్నారు..



## ఉప రాష్ట్రపతి ఎన్నికకు ముహూర్తం ఖరారు

- షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల కమిషన్
- 7న నోటిఫికేషన్.. 21వ తేదీ నామినేషన్ల దాఖలు చివరి తేదీ
- సెప్టెంబర్ 9న పోలింగ్.. ఇదే రోజు ఫలితాలు

అక్షరదర్బార్, ఢిల్లీ: ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేయడంతో దేశ రాజకీయాల్లో పెద్ద కుదుపు వచ్చింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన రోజే, ఆరోగ్య కారణాలను చూపుతూ ధన్‌ఖడ్ తన పదవి నుంచి వైదొలిగారు. 2022 ఆగస్టు 11న బాధ్యతలు చేపట్టిన ఆయనకు వచ్చే ఏడాది ఆగస్టు వరకు పదవీకాలం ఉంది. కేవలం రెండేళ్ల 344 రోజులకే వైదొలగడం చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణామంతో, కొత్త ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఆగస్టు 7న నోటిఫికేషన్ జారీ చేసి, ఆగస్టు 21 నామినేషన్ల దాఖలుకు చివరి తేదీగా నిర్ణయించింది. సెప్టెంబర్ 9 పోలింగ్ నిర్వహించి, అదే రోజు ఫలితాలను వెల్లడించనున్నట్లు ఈసీ ప్రకటించింది. ఉపరాష్ట్రపతి ఎన్నిక రేసులో ఇప్పటికే పలువురు నేతల పేర్లు వినిపించాయి. ఎన్డీయే కూటమి ఎవరిని ఎంపిక చేస్తుందనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ వంటి పేర్లు తెరపైకి వచ్చాయి. ఉభయ సభల్లో ప్రస్తుత సభ్యుల సంఖ్య 786 కాగా, మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. ఎన్డీఏకు 422 మంది సభ్యుల బలం ఉండగా, విపక్ష కూటమికి 313 మంది మద్దతు ఉంది. బలబలాలను బట్టి చూస్తే, ఎన్డీయే అభ్యర్థి విజయం దాదాపు ఖాయంగా కనిపిస్తున్నప్పటికీ, విపక్షాలు కూడా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నిక దేశ రాజకీయాల్లో ఎలాంటి మలుపు తిప్పుతుందో వేచి చూడాలి.

## రూ.250 కోట్లు

- భూపాలపల్లి బైపాస్ రోడ్డుకు వార్షిక ప్రణాళికలో నిధులు
* వరంగల్ ఎంపీకి లేఖ ద్వారా తెలిపిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ
* డీపీఆర్ తయారు చేసి పనులు చేపడతామని వెల్లడి

అక్షరదర్బార్, భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం పలు మార్లు కేంద్ర రోడ్లు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీని కలసి కోరారు. భూపాలపల్లి పట్టణంలో ప్రధానంగా భారీ ట్రాఫిక్, బొగ్గు రవాణా, పవర్ ప్లాంట్ యాక్టివిటీల వల్ల ఎన్ హెచ్-353సీపై తీవ్ర వాహన రద్దీ పెరగడంతో పట్టణమధ్యలో ప్రమాదాలు పెరిగిపోతున్నాయని ఎంపీ కేంద్రమంత్రికి వివరించారు. గత మూడు సంవత్సరాల్లో 576 రోడ్డుప్రమాదాలు జరగడంతో దాదాపు 233 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. ఈ పరిస్థితులను అధిగమించడానికి భూపాలపల్లి పట్టణాన్ని దాటి వెళ్లే ప్రత్యేక బైపాస్ రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రిని ఎంపీ కోరారు. రూ.250 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బైపాస్ రోడ్డులో, రూ.175 కోట్లు నిర్మాణ పనులకు, రూ.75 కోట్లు భూసేకరణకు వినియోగించాలని, ఈ నిధులను 2025- 2026 వార్షిక ప్రణాళికలో చేర్చాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్పందించిన కేంద్ర రోడ్లు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఈ వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు ఇస్తామని తెలియజేసారు. అందుకు సంబంధించిన డీపీఆర్ ను తయారు చేసి టెండర్ పనులు పూర్తి చేస్తామని వివరణాత్మక లేఖ ద్వారా కేంద్ర మంత్రి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. భూపాలపల్లి పట్టణ ప్రజల ఎన్నో ఏళ్ల సమస్య తీరనుందని అన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్ సమస్య, ప్రజల భద్రతో పాటు ప్రయాణదూరంలో లాభం కలుగుతుందని వరంగల్ ఎంపీ డా కడియం కావ్య ఆశాభావం వ్యక్తం చేశారు.

# గులాబీ దండు శంఖారావం

## 8న కరీంనగర్ వేదికగా భారీ బహిరంగ సభ

- పాతికేళ్ల క్రితం కేసీఆర్ 'సింహగర్జన' చేసిన చోటే ఎంపిక
- 42శాతం బీసీ రిజర్వేషన్ల సాధనే ధ్యేయం
- భారీగా జన సమీకరణ చేసే పనిలో బీఆర్ఎస్ శ్రేణులు
- బనకచర్ల, ఎరువుల కొరతపైనా పార్టీ పోరాటం
- ఇప్పటికే శ్రేణులకు దిశానిర్దేశం చేసిన కేసీఆర్



అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ తో బీఆర్ఎస్ ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నది. బీసీ నాయకులు, ప్రజలను భాగస్వాములను చేస్తూ ఆందోళనలను ఉధృతం చేయాలని నిర్ణయించింది. పాతికేళ్ల క్రితం సింహగర్జన సభ పేరిట పార్టీ నిర్వహించిన మొదటి సభలాగనే కరీంనగర్ లో ఈనెల 8న బీసీ శంఖారావం దశలవారీగా పది జిల్లాలవారీగా భారీ బహిరంగ సభలు నిర్వహించి, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని బీఆర్ఎస్ లక్ష్యంగా పెట్టుకుంది. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం లభించకపోతే, బీఆర్ఎస్ నేతలు కూడా ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలిసి బిల్లుల ఆమోదం అంశంపై వినతిపత్రం సమర్పించనున్నారు. తద్వారా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నది. అలాగే గోదావరిపై ఏపీలో అక్కడి ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు, తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమూ పార్టీ కార్యాచరణ రూపొందిస్తున్నది. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌ను బీఆర్ఎస్ కీలక అస్త్రంగా మలచుకుంటోంది. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రిజర్వేషన్లపై సాగిస్తున్న ప్రయత్నాలను పరిశీలిస్తూనే, తనదైన శైలిలో ఉద్యమాలను ఉధృతం చేసేందుకు బీఆర్ఎస్ సన్నద్ధమవుతున్నది. దీనిలో భాగంగానే ఈ నెల 8న కరీంనగర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నది. పాతికేళ్ల క్రితం పార్టీ మొదటి సమావేశం 'సింహగర్జన సభ' జరిగిన కరీంనగర్ నుంచే "శంఖారావం" పేరుతో బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఉధృతం చేయబోతున్నది. ఇది కేవలం ఒక్క సభతోనే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీలను కూడా చైతన్యపరిచేందుకు అడుగులు వేస్తున్నది. దశలవారీగా ఉమ్మడి పది జిల్లాల్లో బహిరంగ సభలు నిర్వహించి, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని భావిస్తున్నది. కేంద్రంపై ఒత్తిడి పెంచి 42% కోటాను సాధించే వరకు పోరాటం ఆపబోమని ఇప్పటికే ఆ పార్టీ నేతలు ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు తగిన విధంగా పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఉద్యమం ద్వారా బీసీ రిజర్వేషన్ల ఆవశ్యకతపై వారికి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. తద్వారా, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందే దిశగా అడుగులు వేస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం లభించకపోతే, బీఆర్ఎస్ కూడా మరోసారి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి బీసీ రిజర్వేషన్ల అంశంపై వినతిపత్రం సమర్పించాలనుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులు, వివిధ పార్టీలకు చెందిన పెద్ద నాయకులతో భేటీ అవకాశం కనిపిస్తున్నది. ఈ అంశంపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీసీ నేతలతో మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ భేటీ అయ్యారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై ముందుకు సాగాలని బీసీ నేతలకు పిలుపునిచ్చారు.

### ఈ అంశాలపై పోరాటం

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన అశాస్త్రీయమని బీఆర్ఎస్ తీవ్రంగా విమర్శిస్తోంది. దీని ద్వారా బీసీల జనాభాను తగ్గించి చూపుతున్నారని ఆరోపిస్తూ, తమ ప్రభుత్వ హయాంలో చేసిన సర్వే, గణాంకాల ఆధారంగానే రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నది. కాంగ్రెస్ కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఈ రిజర్వేషన్ల అంశాన్ని తెరపైకి తెచ్చిందని, అమలు చేయడంలో మాత్రం పార్టీకి చిత్తశుద్ధి లేదని విమర్శిస్తున్నది. అలాగే కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని నిలదీస్తుంది. దీనిలో భాగంగా ఇప్పటికే పార్టీ జిల్లా, మండల స్థాయిలో ధర్నాలు, నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నది. ముమ్ముందు ఆందోళలను మరింత ఉధృతం చేయనున్నది. బీసీ సంఘాలతో కలిసి ఉమ్మడి పోరాటాలకు సిద్ధమవుతున్నది. బీసీ రిజర్వేషన్ల అమలుకు న్యాయపోరాటానికీ సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది. అలాగే బీసీ రిజర్వేషన్ల ఆవశ్యకతపై సోషల్ మీడియాలోనూ విస్తృతమైన ప్రచారం చేసేందుకు శ్రేణులు సిద్ధమవుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజల మద్దతు కూడగట్టి, ఎన్నికల్లో పైచేయి సాధించాలని కోరుకుంటున్నది.

### -రైతు సమస్యలపైనా కేసీఆర్ దిశానిర్దేశం..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ నిలువరించాల్సిందేనని, లేకపోతే తెలంగాణలో సాగునీటి ప్రయోజనాలు దెబ్బతింటాయని ఇటీవల బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు బీఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రాజెక్ట్‌పై క్షేత్రస్థాయిలో పోరాటాలకు దిగాలని సూచించారు. రాష్ట్ర తుల ప్రయోజనాలను పణంగా పెట్టి, ఆంధ్రా ప్రయోజనాలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వమే పాలనా విధానాలను అమలు చేస్తున్నదని, వాటిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతులకు అన్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒడిగడుతోందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ప్రధాని మోదీ ప్రయోజనాల కోసం తహతహలాడుతున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేసిందని కేసీఆర్ ఆరోపించారు. వానాకాలం ప్రారంభమై నాట్లు వేసుకుంటున్నప్పటికీ, ఇప్పటికీ రైతులకు సాగునీరు అందించకపోవడం ప్రభుత్వ వైఫల్యమని ఎత్తిచూపారు. కన్నెపల్లి పంప్‌హౌస్ దగ్గర గోదావరి జలాలను తక్షణమే ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. పంపులను ఆన్ చేసి రాష్ట్రంలోని రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు నింపాలని అన్నారు. రాష్ట్రంలో రైతులను యూరియా కొరత తీవ్రంగా వేధిస్తోందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వరినాట్లు వేసుకుంటున్న సమయంలో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం క్షమించరాని నేరమని పేర్కొన్నారు. ఈ సమస్యలపై రైతులతో కలిసి పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాడటానికి బీఆర్ఎస్ విద్యార్థి విభాగాన్ని బలోపేతం చేస్తున్నట్టుగానే మిగతా అనుబంధ సంఘాలను పటిష్ఠం చేయాలని కేసీఆర్ సూచించారు.



ఈ నెల 8న కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగే బీసీ బహిరంగ సభాస్థలిని శుక్రవారం పరిశీలించిన బీఆర్ఎస్ లోని బీసీ నేతలు

## ఆగస్టు 6న జరిగే వెంకటాపురం మండల బంద్‌ను జయప్రదం చేయండి



అక్షర దర్బార్, నూగూరు వెంకటాపురం: వెంకటాపురం మండలం నుండి యాకన్నగూడెం వరకు పాడైన రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6న జరిగే మండల బంద్‌ను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు పిలుపునిచ్చారు.

## పరుగు పందెం పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థి



అక్షర దర్బార్, మల్హర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావ్ మండలం ఎడ్లపల్లి మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి అజ్మీర భవాని ప్రసాద్ 11వ రాష్ట్రస్థాయి జూనియర్స్ అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగు పందెం పోటీలకు ఎంపికయ్యాడు.

## పంటలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం

**పంటలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం**



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామంలో శుక్రవారం తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వరంగల్ శాస్త్రవేత్తల బృందం వివిధ పంట పొలాలను సందర్శించింది. కలుపు యాజమాన్యం, రసం పీల్చే పురుగుల నివారణపై రైతులకు సూచనలు చేశారు.



# మహాలక్ష్మి పథకంతో మహిళలకు భారీ లబ్ధి

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



అక్షర దర్బార్, పరకాల: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో నాలుగు నూతన ఆర్టీసీ బస్సులను జెండా ఊపి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, 2023 డిసెంబర్ 9 నుంచి మహాలక్ష్మి పథకం అమల్లోకి రావడంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. ఈ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని, త్వరలో పరకాల డిపోకు మరిన్ని బస్సులు రాబోతున్నాయని, పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఘనంగా ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం

అక్షర దర్బార్, నర్సంపేట: శుక్రవారం నర్సంపేట పట్టణంతో పాటు అన్ని మండలాలలో ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సామాన్య ప్రజలకు నిత్య సేవలు అందించే శ్రామికులు ఆటో డ్రైవర్లని కొనియాడారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన సిరికొండ

చిట్యాల: చిట్యాల మండలం తిరుమలాపూర్, చల్లగరిగ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన కంచు చంద్రమ్మ, పెండ్లి రవి, నోముల మొగిలి కుటుంబాలను శుక్రవారం సిరికొండ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తిరుమలాపూర్‌లో మృతి చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం కూడా అందించారు. అదే గ్రామానికి చెందిన మామిడి ఐలయ్యను కూడా ఆయన పరామర్శించి, వైద్యం అనంతరం కోలుకుంటున్న ఆయనకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు దామెర రాజేందర్‌పై అక్రమ కేసు ఎత్తివేయాలి

### టీడబ్ల్యూజేఎఫ్

అక్షర దర్బార్, హన్మకొండ: సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్‌పై ఐనవోలు పోలీసులు పెట్టిన తప్పుడు కేసును వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. హన్మకొండ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.





## తల్లిపాలే బిడ్డకు అమృతతుల్యం

### ఐసీడీఎస్ సూపర్ వైజర్ జయప్రద

అక్షర దర్బార్, చిట్యాల: పుట్టిన శిశువులకు తల్లిపాలే అమృతతుల్యం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద అన్నారు. చిట్యాల మండలం దూత్ పెల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాలకు హాజరై ఆమె మాట్లాడారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే పట్టించాలని సూచించారు.





## బాలాజీ ఫ్లవర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

అక్షర దర్బార్, నర్సంపేట: పట్టణంలోని బాలాజీ ఫ్లవర్ అసోసియేషన్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పర్ష శ్రీనివాస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.





## ట్రస్మా జిల్లా అధ్యక్షుడికి సన్మానం

అక్షర దర్బార్, మల్హర్: ట్రస్మా (తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన వీరమనేని సంపత్ రావుకు శుక్రవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రవికుమార్, ఇతర సిబ్బంది సన్మానం చేశారు.



## బాధిత కుటుంబాలకు పరామర్శ

అక్షర దర్బార్, కాటారం: కాటారం మండలంలోని చింతకాని గ్రామానికి చెందిన గోల్కొండ పోచయ్య ఆత్మహత్య చేసుకోగా వారి కుటుంబాన్ని కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.



## శ్రీ చైతన్య మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా బోనాల పండుగ

అక్షర దర్బార్, పరకాల: హనుమకొండ పట్టణంలోని శ్రీ చైతన్య మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు బోనాలను ఎత్తుకొని సంప్రదాయబద్ధంగా పాల్గొన్నారు.





## రేపు తాడిచర్లలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

అక్షర దర్బార్, మల్హర్: రేపు మండల కేంద్రమైన తాడిచర్లలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు.



## పేదలకు ఆర్థిక భారం తగ్గింపు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అమలవుతున్న మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్‌ను రూ.500కి అందించే పథకం అనేక నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు కలిగిస్తోందని, దీని ద్వారా ఆర్థిక భారం తగ్గిందని లబ్ధిదారులు వెల్లడించారు.



## ఎమ్మెల్సీ కవితను కలిసిన దురిశెట్టి వెంకటేష్

అక్షర దర్బార్, పరకాల: హైదరాబాద్‌లో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్వీ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు.



## విద్యుత్ ఘాతానికి గురై వ్యక్తి మృతి

అక్షర దర్బార్, నూగూరు వెంకటాపురం: విద్యుత్ ఘాతానికి గురై వెంకటాపురం మండలంలోని శాంతినగర్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ ఎలక్ట్రీషియన్ మడకం విజయ్ (42) మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 606, Telangana State. Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI NO.TELTEL/2022/81915